ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత సంస్కృతి, నాగరికత స్ఫూర్తికి నిస్వార్థ సేవయే కేంద్ర బిందువు అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

2. రోగ నిర్ధారణ, చికిత్స సహా వైద్య రంగంలోని అన్ని విభాగాలలో రోబోటిక్స్ ఒక కీలక సాధనంగా మారుతోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

3. ఓడల నిర్మాణం, సముద్ర సామర్థ్యంలో స్వయం సమృద్ధి సాధించడంలో భారత షిప్పింగ్ కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని కేంద్ర ఓడరేవుల, షిప్పింగ్ శాఖమంత్రి శర్బానంద సోనోవాల్ పిలుపునిచ్చారు.

4. ఆసియా క్రీడలలో 44 ఏళ్ల తర్వాత భారత మహిళల హాకీ జట్టు స్వర్ణం పతకాన్ని సాధించింది. ఇప్పటికి వరకు భారత్ మొత్తం 76 పతకాలతో పతకాల పట్టికలో 5వ స్థానంలో కొనసాగుతోంది.

-------------------------------

**VP-AWARD EVENT**

భారత సంస్కృతి, నాగరికత స్ఫూర్తికి నిస్వార్థ సేవయే కేంద్ర బిందువు అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 11వ సంత్ ఈశ్వర్ సమ్మాన్-2026 కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఉప రాష్ట్రపతి... దేశంలోని మహనీయ సాధువులు, మేధావులు ప్రజలను నిస్వార్ధంగా, ఇతరుల సంక్షేమంకై పాటుపడేందుకు ప్రేరేపించారని పేర్కొన్నారు.

దేశానికి అసాధారణమైన సేవలు అందించిన అవార్డు గ్రహీతలందరినీ అభినందించారు. ఈ పురస్కారం నిస్వార్థ సేవా స్ఫూర్తికి గుర్తింపు అని, దేశ సంస్కృతి, బాధ్యతలకు ఒక వేడుక అని, దేశ ప్రగతిలో ప్రతి పౌరుడూ భాగస్వామి అని అన్నారు. జన భాగస్వామ్యం ఒక ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ఎలా మార్చగలదో స్వచ్ఛ భారత్ మిషన్ నిరూపించిందని ఉపరాష్ట్రపతి అన్నారు.

**NSD**

-------------------------

**JITENDRA - SRS CONFERENCE**

రోగ నిర్ధారణ, చికిత్స సహా వైద్య రంగంలోని అన్ని విభాగాలలో రోబోటిక్స్ ఒక కీలక సాధనంగా మారుతోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ అంతర్జాతీయ సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ... ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్స్, AI, నానో సైన్స్ ఒక కచ్చితమైన వ్యవస్థను సృష్టిస్తాయని అన్నారు. వైద్య విభాగాలలో ఏఐ ని వినియోగిస్తున్నట్లే, భవిష్యత్తులో రోబోటిక్ వైద్యం రోబోటిక్ ఎండోక్రైనాలజీ రోబోటిక్ కార్డియాలజీ వస్తే సాంకేతికతలు ఆవిర్భవించవచ్చని పేర్కొన్నారు. జీనోమ్ ఇండియా కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ, ఇప్పటికే 10 వేల మంది జన్యు క్రమాన్ని నిర్ధారించామని, భవిష్యత్తులో ప్రతి నవజాత శిశువు జన్యు క్రమాన్ని నిర్ధారిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

**AP-SITHARAMAN**

రాయలసీమ ప్రాంతంలోని గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రైతులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. నిన్న అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు సీతారామన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రధాన ఉద్యానవన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

**NSD**

**-------------------------**

## CULTURE MIN.- E AUCTION

ప్రధానమంత్రికి అందించిన బహుమతులు, జ్ఞాపికల 8వ విడత ఈ-వేలం గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించారు. ఈ విడతలో  ఢిల్లీ నగర విభిన్న కోణాలను ప్రతిబింబించే 30 రకాల జ్ఞాపికలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో తొమ్మిది ఫోటో ఫ్రేమ్‌లు, తొమ్మిది జ్ఞాపికలు, ఆరు విగ్రహాలు, శిల్పాలు ఉన్నాయి. అలాగే రెండు ఢిల్లీ మెట్రో నమూనాలు, ఒక క్రీడా జ్ఞాపిక, ఆధ్యాత్మిక వస్తువులు, పెయింటింగ్, కళాఖండాలు, చేతివృత్తుల వస్తువులు ఈ సేకరణలో ఉన్నాయి. రోహిణిలోని విద్యార్థి నుంచి ఢిల్లీ మెట్రో, శాసనసభ, నూతన పార్లమెంట్ వరకు ఢిల్లీలోని విభిన్న కథనాలను ఈ జ్ఞాపికలు తెలియజేస్తున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని 'నమామి గంగే' ప్రాజెక్ట్‌కు కేటాయించడం ద్వారా ఈ జ్ఞాపికలకు ఒక విశిష్ట ప్రజా ప్రయోజనాన్ని కలిగిస్తున్నట్లు వెల్లడించింది.

**NSD**

**-------------------------**

## G7 OIL CRISIS

పెరుగుతున్న ఇంధన ధరలను తగ్గించేందుకు జీ7 దేశాలు 100 మిలియన్ల బ్యారెల్స్ చమురును విడుదల చేసేందుకు అంగీకరించాయి. నాలుగు నెలల వ్యవధిలో బ్యారెళ్ల కొద్దీ చమురును విడుదల చేయనున్నారు. ఇందులో భాగంగా మొదటి 20 రోజుల్లోనే భారీ మొత్తంలో డీజిల్‌ను విడుదల చేయాలని యోచిస్తున్నారు. అమెరికాలో డీజిల్ ధరలు రికార్డు స్థాయికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఐరోపా దేశాలు తమ నిల్వల నుండి భారీ పరిమాణంలో డీజిల్‌ను విడుదల చేసేందుకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు.

**NSD**

**-------------------------**

**PIYUSH G20 MEET**

ప్రపంచ వాణిజ్య వక్రీకరణలను సరిదిద్దేందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఒక విధానం అవసరమని భారత్ పిలుపునిచ్చింది. అమెరికాలోని మిల్వాకీలో జరిగిన జీ20 వాణిజ్య మంత్రుల ముగింపు సమావేశంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... సాక్ష్యాధారాల ఆధారంగా, న్యాయ సమీక్షకు లోబడి, యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలతో సహా డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణమైన చర్యల ద్వారా వాణిజ్య వక్రీకరణలను పరిష్కరిస్తామని అన్నారు.

**NSD**

**-------------------------**

**MAHA SONOWAL**

ఓడల నిర్మాణం, సముద్ర సామర్థ్యంలో స్వయం సమృద్ధి సాధించడంలో భారత షిప్పింగ్ కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని కేంద్ర ఓడరేవుల, షిప్పింగ్ శాఖమంత్రి శర్బానంద సోనోవాల్ పిలుపునిచ్చారు. నిన్న జరిగిన SCI 65 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం లో మంత్రి మాట్లాడుతూ... దేశ ఇంధన వాణిజ్య భద్రతను కాపాడటంలో, ముఖ్యంగా ఇటీవలి హార్మోజ్ జల సంధి సంక్షోభం సమయంలో SCI పోషించిన పాత్రను మంత్రి కొనియాడారు. సముద్రయాన అమృత కాల్ విజన్ 2047 కింద 2047 నాటికి నౌక నిర్మాణంలో అగ్రగామిగా నిలవాలన్న భారత్ ఆశయానికి జాతీయ నౌకాదడం కేంద్ర బిందువు అని అన్నారు.

**NSD**

**-------------------------**

**EDU MIN-YUVA SANGAM**

ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు, యువతలో జాతీయ సమైక్యతను ప్రోత్సహించేందుకు విద్యా మంత్రిత్వ శాఖ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం కింద 'యువ సంగం ఏడవ దశ'ను నిర్వహిస్తోంది. ఈ దశలో భాగంగా మొదటి పర్యటనను గత నెల 25వ తేదీన సిక్కిం విశ్వవిద్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు. రాజస్థాన్ పర్యటనకు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జోధ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది. సిక్కిం ప్రతినిధి బృందం గత నెల 29వ తేదీన జోధ్‌పూర్‌కు చేరుకుంది.

**NSD**

-------------------------

**GOA-AGRI MINISTER**

గోవాలోని సుమారు ఆరు వేల మంది 'లఖ్‌పతి దీదీ'ల ఆర్థిక కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారి ఆదాయాన్ని మరింత పెంచేందుకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. నిన్న గోవాలోని పోండాలో స్వయం సమృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ హాజరయ్యారు. కుషావతి జిల్లాలో గోవాకు మూడో కృషి విజ్ఞాన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చౌహాన్ ప్రకటించారు.

**NSD**

-------------------------

**REV. EVE ASIAN GAMES**

జపాన్‌లోని నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడలలో నిన్న భారతీయ అథ్లెట్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి హాకీ, బాక్సింగ్, రెజ్లింగ్, ఆర్చరీ విభాగాలలో మొత్తం ఆరు స్వర్ణ పతకాలను సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో చైనాను 1-సున్నా తేడాతో ఓడించి భారత మహిళల హాకీ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో 44 ఏళ్ల తర్వాత ఆసియా క్రీడలలో మహిళల హాకీలో భారత్‌కు తొలి స్వర్ణం లభించింది. దీంతో మహిళల హాకీ జట్టు 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించింది. అంతకుముందు, పురుషుల 65 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ విభాగంలో భారత రెజ్లర్ సుజీత్ కల్కాల్ స్వర్ణ పతకం సాధించారు. బాక్సింగ్‌లో మహిళల 65 కేజీల విభాగంలో ప్రవీణ్ హూడా ఫైనల్‌లో చైనీస్ తైపీకి చెందిన నీన్-చిన్ చెన్‌ను 3-2 తేడాతో ఓడించి స్వర్ణం సాధించారు. పురుషుల 80 కేజీల విభాగంలో అంకుష్ పంఘల్ ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ మిన్‌సోంగ్‌ను

4-0 తేడాతో ఓడించి స్వర్ణ పతకం సాధించారు. భారత స్టార్ మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గోహైన్ 75 కేజీల విభాగంలో ఫైనల్‌లో చైనాకు చెందిన బావో జియిని 5-0 తేడాతో ఓడించి స్వర్ణం సాధించారు. భారత్ 16 స్వర్ణాలు, 25 రజతాలు, 35 కాంస్యాలతో మొత్తం 76 పతకాలు సాదించి పతకాల పట్టికలో ఐదవ స్థానంలో కొనసాగుతోంది.

**NSD**

**-------------------------**

**PREZ WOMEN HOCKEY TEAM**

2026 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళల హాకీ జట్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. వారి పట్టుదల, నైపుణ్యం, స్ఫూర్తిదాయకమైన ఆటతీరుతో భారత్ కు బంగారు పతకాన్ని తెచ్చారని, ఇది యావత్ దేశానికి గర్వకారణమని రాష్ట్రపతి ముర్ము సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. 2028 ఒలింపిక్ క్రీడలకు నేరుగా అర్హత సాధించడం ఈ విజయాన్ని మరింత ప్రత్యేకంగా చేసిందని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

**-------------------------**

**IMD WEATHER**

రాబోయే రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, ఆంధ్రప్రదేశ్, కేరళం, మాహేలలో ఈరోజు, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన  వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. లక్షద్వీప్, పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఈరోజు ఇలాంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో కొంకణ్, గోవాలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**GRAM SABHAS**

గాంధీ జయంతి సందర్భంగా నిన్న దేశవ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు జరిగాయి. జీపీడీపీ పోర్టల్, పంచాయత్ నిర్ధారణ్ పోర్టల్‌లో 2.42 లక్షలకు పైగా ప్రత్యేక గ్రామ సభలు

నిర్వహించారు. ఈ గ్రామ సభలలో గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రతినిధులు, పంచాయతీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

**NSD**

**------------------------**

**TRIPTI EP-I 02.10.2026**

**VP- AWARD EVENT**

Vice President C P Radhakrishnan has said that selfless service lies at the centre of India's culture and civilizational ethos. Addressing the 11th Sant Ishwar Eshwar Samman-2026 in New Delhi today, Mr Radhakrishnan noted that the great saints and thinkers of the country have inspired people to rise above the narrow boundaries of self and dedicate themselves to the welfare of others. Congratulating all the awardees for their extraordinary contributions to the nation, he said that this award is a recognition of the spirit of selfless service and a celebration of India's culture and responsibility. The Vice President said that every citizen is a stakeholder in the nation's progress. Citing the example of Swachh Bharat Mission, he said the initiative demonstrated how Jan Bhagidari can transform a government programme into a people's movement. The Vice President also called for development to be accompanied by compassion, character, and social responsibility.

**<><>SAUMYA/2008 HRS**

**SJ MP-I**
**03.10.2026**

**JITENDRA- SRS CONFERENCE**

Science and Technology Minister Dr Jitendra Singh has said that robotics is set to become an important tool across medical specialties, covering diagnostics, treatment and therapy. Addressing the International Conference of the Society of Robotic Surgery (SRS), he said that robotics, Artificial Intelligence and nanoscience will create an ecosystem for

precision and personalised healthcare. Dr Singh said that the future could see the emergence of robotic medicine, robotic endocrinology and robotic cardiology, just as AI is finding applications across different medical specialties. Referring to the Genome India Programme, the Minister said that ten thousand individuals have already been sequenced and expressed hope for gene sequencing of every newborn in future. He said AI, robotics and tele-robotics can help deliver specialist healthcare across geographical boundaries. The Minister said that the scale and diversity of India's healthcare requirements make the adoption of new technologies particularly important. He added that AI and robotics can serve as powerful facilitatory tools for health delivery across the country, while also supporting the transition towards precision and personalised medicine. Dr Singh congratulated the organisers of SRS India 2026 for bringing robotic surgery into the domain of institutional learning, academics and professional conference platforms.

**<><>ARZOO/SUPARNA/0518/hrsHRS**

**SJ** **MP-I**
**03.10.2026**
**MAHA-SONOWAL**

Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal has called on the Shipping Corporation of India to play a leading role in making India self-reliant and globally competitive in shipbuilding and maritime capacity.

Addressing a ceremony to mark SCI's 65 years of operations yesterday, Mr. Sonowal highlighted SCI's role in safeguarding India's energy and trade security, particularly during the recent Strait of Hormuz crisis. He said a stronger national fleet is central to India's ambition of becoming a leading shipbuilding and ship-owning nation by 2047 under Maritime Amrit Kaal Vision 2047.

Maharashtra Minister for Fisheries and Ports Nitesh Narayan Rane, who was the Guest of Honour, highlighted SCI's longstanding association with Maharashtra and Mumbai and said a strong shipping ecosystem is essential for trade, employment and the growth of India's maritime economy.

Secretary of MoPSW Vijay Kumar addressed the gathering virtually and highlighted SCI's role as a second line of defence during periods of

national need and noted its robust financial performance despite the cyclical nature of the shipping industry.

SCI chairman and managing director, Capt. B.K. Tyagi reaffirmed SCI's commitment to building a larger, modern and globally competitive fleet in support of the national push to expand India's shipping capacity and tonnage.

Founded in 1961 with 19 vessels, SCI now operates 58 vessels with a total capacity of 5.26 million deadweight tonnes. Its operations include crude and product tankers, bulk and container shipping, LPG and LNG carriers, offshore services and passenger and coastal transport.

<><>**C**

**PRARTHNA, NIVEDITA BHORKAR, MUMBAI/0513/hrs**

**SJ::ANJALI** **MP-I**

**03.10.2026**

**AP-SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman has said the Global Horticulture Hub will strengthen the horticulture sector and create better opportunities for farmers in the Rayalaseema region of Andhra Pradesh. Ms. Sitharaman laid the foundation stone for the Rayalaseema Global Horticulture Hub project and the Indian School of Agriculture at Madanapalle in Annamayya district yesterday. Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu and Deputy Chief Minister Pawan Kalyan were present on the occasion.Speaking at the event, the Finance Minister said, the Centre and the State are working together to develop Andhra Pradesh as a major horticulture centre. She stressed the need for better water management, modern technology and infrastructure to support farmers and improve their incomes.

The Finance Minister highlighted Central Government schemes, including PM-KISAN, crop insurance and PM-KUSUM. She also said climate-resilient crop varieties and solar-powered farm pumps are being promoted.The Union Minister said the Indian School of Agriculture will help farmers adopt modern technology, scientific methods and research. She expressed hope that the institution will develop into a world-class centre. The Global Horticulture Hub will cover ten districts and promote crops

including mango, banana, tomato and pomegranate. The project will be implemented in three phases, with an estimated investment of about one lakh crore rupees.

**<>CB/Allu Murali/Vijayawada/MAIL/0504**

**SJ::ANJALI MP-I 03.10.2026**

**CULTURE MIN.- E AUCTION**

The 8th edition of e-auction of gifts presented to the Prime Minister has been extended until 31st of this month. Culture Ministry said, this edition features 30 different mementos showcasing the diverse dimensions of Delhi. The 30 mementos include nine photo frames, nine mementos, and six idols, sculptures and statues. The collection also includes two Delhi Metro models, a sports memorabilia item, religious objects, a painting, artworks and craft items, among others. The Ministry said, from a student in Rohini to the Delhi Metro, the Legislative Assembly and the New Parliament, these mementos carry stories from across Delhi. The auction gives these memories a larger public purpose, with the proceeds going to the Namami Gange Project. The Ministry further noted that for auction dates, participation details and the complete catalogue, visit the official PM Mementos e-Auction portal: pmmementos.gov.in <http://pmmementos.gov.in>.

**<><>CB/ARZOO/ANUPAM/0503**

**SJ MP II 03.10.26**

**PIYUSH - G20 MEETING**

India has called for WTO-compliant approach to correcting global trade distortions at the concluding day of G20 Trade Ministers' Meeting in Milwaukee, US. Speaking on structural excess capacity and production, Commerce and Industry Minister Piyush Goyal said India shares the concerns of many Members that trade-distorting support in some economies can lead to dumping and predatory pricing. He said such concerns are addressed through WTO-consistent measures, including anti-dumping and countervailing duties, based on evidence and subject to judicial review. He emphasised that industrial capacity in itself is not the issue, while distortions can arise where geographical concentration of production is driven by hidden subsidies and support. He said

diversification of production and supply chains is a legitimate objective, but cannot be used as a pretext for measures outside WTO rules or for shifting the burden of adjustment onto developing countries, which must retain policy space to industrialise. He also said that sharing of statistics and data should take place within existing mechanisms. Mr Goyal said that India is the fastest-growing large economy in the world, with a domestic-demand-driven economy serving 1.4 billion people. He highlighted that India is building manufacturing value chains from design to finished goods as a trusted link in global supply chains. He said India's manufacturing capacity serves its domestic and global needs and India does not have structural excess capacity in the sectors identified by the G20 Presidency. We have a **report:**

**<><>CB/Suparna/0504/HRS**

**SJ MP-II**
**03/10/2026**
**G7-OIL CRISIS**

The Group of Seven (G7) nations have agreed to release 100 million barrels of oil over four months in an effort to ease soaring fuel prices, with a substantial release of diesel planned in the first 20 days. The decision came as diesel prices in the United States climbed to record levels, adding pressure on President Donald Trump and his administration ahead of November's midterm elections. Mr Trump said that European countries had agreed to release large quantities of diesel from their stocks and that the process would begin "immediately." The announcement followed an overnight conversation between Trump and French President Emmanuel Macron. According to a statement issued by France after the meeting, the International Energy Agency (IEA) will coordinate the release. The G7 and partner countries will make a coordinated release of 100 million barrels over four months, with a substantial amount of diesel to be released during the first 20 days. The move comes as fuel prices have surged in the United States and other countries amid the eight-month-long war involving Iran. US diesel prices have risen sharply in recent weeks. The national average stood at 6.37 dollar per gallon on Friday, according to AAA, after reaching a record 6.52 dollar per gallon on September 22.

**PTI/0448/HRS**

**S N DAS::MS** **NP I** **02.10.2026**

**GRAM SABHAS**

Special Gram Sabhas were held across the country on the occasion of Gandhi Jayanti today with more than 2.42 lakh Special Gram Sabhas scheduled on the GPDP Portal and Panchayat NIRNAY Portal. These Gram Sabhas witnessed enthusiastic and active participation of local residents, elected representatives, Panchayat functionaries and officials. Ministry of Panchayati Raj said in a statement that the Special Gram Sabhas also marked the commencement of the People's Plan Campaign 2026-27, "Sabki Yojana, Sabka Vikas". Under this campaign, Panchayats will prepare their Panchayat Development Plans for the Financial Year 2027-28. In these 2.42 lakh special Gram Sabhas, schemes and pioneering initiatives of the Government were placed at the center of the discussions.

The Special Gram Sabhas provided rural citizens with a direct platform to participate in discussions on key government initiatives and issues of local relevance. The wide-ranging deliberations covered enhanced devolution of Central Finance Commission grants to Panchayats, financial self-reliance through Own Source Revenue, secure property and land rights, and assured employment and livelihoods, among other areas.

**<><>SUPARNA/2145 HRS**

**S N DAS** **NP-I**

**02.10.2026**

**EDU MIN -YUVA SANGAM**

The Ministry of Education is organising Yuva Sangam Phase VII under the Ek Bharat Shreshtha Bharat programme to strengthen people-to-people connections and promote national integration among the youth.The first tour of Yuva Sangam Phase VII was flagged off from Sikkim University, on 25th of last month, marking the commencement of the Sikkim-Rajasthan exchange. The Ministry said that Rajasthan leg is being hosted by Indian Institute of Technology Jodhpur. The Sikkim delegation arrived in Jodhpur on 29th of previous month and is participating in a series of cultural and educational engagements to experience Rajasthan's heritage, traditions and history. As part of the visit, the delegation visited Mehrangarh Fort and also interacted with former Maharaja of Jodhpur, Gaj Singh II.

Meanwhile, the Madhya Pradesh-Karnataka delegation, with School of Planning and Architecture (SPA), Bhopal as the nodal institute, was flagged off on 26th of last month. The delegation is visiting Karnataka, hosted by the Central University of Karnataka, to experience the State's rich heritage, traditions, cuisine, landscapes and cultural diversity. During its visit to Karnataka, the Madhya Pradesh delegation interacted with Governor Thawar Chand Gehlot and Padma Shri awardee Rasheed Ahmed Quadri, and visited Bidar Fort, IIM Bengaluru and Gurudwara Sri Nanak Jhira Sahib.

Yuva Sangam is a flagship youth exchange initiative of the Department of Higher Education, under the Ek Bharat Shreshtha Bharat programme. The initiative provides young participants an opportunity to experience the cultural traditions, educational institutions and developmental initiatives of different States and Union Territories. The programme is centred around five thematic pillars which are Paryatan, Parampara, Pragati, Paraspar Sampark and Prodyogiki.

**<><>ARZOO/SUPARNA/2140HRS**

**TRIPTI EP I 2.10.26**
**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh during the next two days. IMD said, thunderstorms accompanied with lightning and gusty winds are likely to prevail over Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Kerala and Mahe till 5th of this month. Similar weather conditions are also expected to prevail over Lakshadweep, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. The Weather Department said that Konkan and Goa are very likely to witness hot and humid weather during the next three days.

Meanwhile, IMD has said that the line of withdrawal of Southwest Monsoon continues to pass through Gurdaspur, Chandigarh, Muzaffarnagar, Aligarh, Dholpur, Udaipur, Deesa, and Naliya.

**<><>SAUMYA/SUPARNA/2027**

**TRIPTI EP-I 02.10.2026**
**PREZ- WOMEN HOCKEY TEAM**

President Droupadi Murmu has congratulated the Indian Women's

Hockey Team on its Gold Medal triumph at the Asian Games 2026. In a social media post, President Murmu highlighted that after a long wait, the Gold has returned to India through their determination, skill and spirited play, bringing immense pride and joy to the entire nation. She said that securing direct qualification for the 2028 Olympic Games makes this victory even more special. Wishing the team for the journey ahead, President Murmu said that the female athletes are an inspiration to countless young girls across the country.

**<><>ARZOO/SUPARNA/2009**

**TRIPTI EP-II**
**02.10.2026**

**REV. EVE ASIAN GAMES**

The gold rush continued for India at the Asian Games in Aichi-Nagoya, Japan, as Indian athletes delivered a stellar performance on Day 13, clinching six gold medals- in Hockey, Boxing, Wrestling and Archery in a spectacular display of skill, determination and sporting excellence.

**Indian** Women's Hockey team clinched the gold medal, defeating defending champions China 1-nil in the closely fought final. Lalremsiami Hmarzote scored the decisive lone goal for India, while goalkeeper Savita Punia produced a crucial save from a penalty stroke to preserve the lead and secure the gold medal. The victory marks India's first women hockey gold at the Asian Games in 44 years, ending a long wait for the title**. The Women's Hockey team has also secured a direct berth at the 2028 Los Angeles Olympics.**

Earlier, Indian wrestler Sujeet Kalkal scripted a remarkable comeback to win the gold medal in the men's 65-kilogram freestyle event. The 23-year-old Indian produced a stunning fightback in the final, recovering from a 4-9 deficit to defeat Tajikistan's Abdulmazhid Kudiev 10-9 and clinch the Asian Games title.

With this victory, Sujeet has joined the elite company of Yogeshwar Dutt and Bajrang Punia, becoming the third Indian wrestler to win Asian Games gold in the men's 65-kilogram category.

In Boxing, Parveen Hooda won the gold medal in the women's 65kg category, defeating Chinese Taipei's Nien-Chin Chen 3-2 in a split decision in the final. Ankush Panghal clinched the gold medal in the men's 80-kilogram categor, defeating South Korea's Kim Minseong by a split

decision, 4-0, in the final.

India's star woman boxer Lovlina Borgohain also clinched a gold medal in the 75kg category, defeating China's Bao Ziyi by a unanimous 5-0 decision in the final. It is India's only second gold medal in women's boxing at the Asian Games, following Mary Kom's gold in 2014.

In Archery, Women's recurve team created history by clinching its maiden Asian Games gold medal. The trio of Ankita Bhakat, Kirti Sharma and Kumkum Mohod defeated world champions South Korea 5-3 in a thrilling final.

India also bagged silver in the mixed recurve team event. Kumkum Mohod and Dhiraj Bommadevara finished runners-up after going down 3-5 to China in a closely contested final.

In Sepaktakraw, India secured the bronze medal in the men's quadrant event. The Indian team lost 0-2 to Japan in the semi-final but earned a place on the podium.

In Sailing, Nethra Kumanan clinched bronze in the women's dinghy event. The 29-year-old Indian sailor finished third with an overall score of 14 points.

With these impressive performances, India has climbed to fifth position in the overall medal standings. The country's medal tally has risen to **76**, including **16** gold, 25 silver and 35 bronze medals.<><><>

**SWATI/NET/1813**